శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఇక యధావిధిగా తిరులమలలో శ్రీవారి ప్రత్యేక దర్శనాలు

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త–వైద్యం** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శనాలను గతంలో ఏ విధంగా అయితే వీఐపీ సిఫార్సు లేఖలను స్వీకరిస్తున్నారో అదే తరహాలో ఇకపై కూడా టీటీడీ వారు ప్రత్యేక లేఖలను స్వీకరించుటకు నిర్ణయం తీసుకున్నారు. తదనుగుణంగా వీఐపీ లేఖలను యధావిధిగా అనుమతించడానికి అవసరమైన చర్యలను చేపడుతున్నామన్నారు. మే 15వ తేదీ నుండి ఏపీ, తెలంగాణ రాష్ట్ర ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సిఫార్సు లేఖలపై ఇకపై బ్రేక్ దర్శనాలను యధావిధిగా కేటాయిస్తూ పునఃప్రారంభిస్తున్నామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## ఈ మూడో శనివారం 17వ తేదీన హీట్ ద బీట్

స్వర్ణ ఆంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో అందరూ భాగస్వామ్యం కావాలి

- జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మే 13, ప్రభాతవార్త** ప్రతినెలా మూడో శనివారం జరిగే స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం 17వ తేదీ బీట్ ద హీట్ కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని భవనాలపైన రూఫ్ టాప్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రముఖ రద్దీ కూడళ్లలో నీడ సౌకర్యం కోసం షెడ్స్ ఏర్పాటు చేసుకోవాలని, బిల్డింగ్‌లపై చల్లదానికి కూల్ వైట్ పెయింటింగ్ చేసుకోవాలని, చలివేంద్రాల ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయడం, మొక్కలు నాటడం వంటి ఉష్ణోగ్రతను తగ్గించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, ప్రథమ చికిత్స కేంద్రాలు,వడదెబ్బ బారినపడివారి కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. పక్షులు,పశువుల కోసం నీటితొట్టెలు, నీటి పాత్రల్లో నీళ్లు నింపి అందుబాటులో వుంచాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛందసంస్థలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలపై ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం ఈ కార్యక్రమ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యే, ప్రజలకు అవగాహన కల్పించే వాలంటీర్లు, పొదుపు గ్రూపు మహిళలు, ఎన్‌జివోలకు అవార్డులు ఇస్తామని కలెక్టర్ చెప్పారు.

## రీ సర్వే కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరం




**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అర్హత కలిగిన రైతులకు సంబంధించి భూ సమస్యల పరిష్కారానికి గానూ ఈ రీ సర్వే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, దీనిని భూ సమస్యలు ఉన్న రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో మంగళవారం రీ సర్వేకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా రెవెన్యూ శాఖకు సంబంధించి రైతులు భూముల విషయాల్లో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమం రూపొందించిందన్నారు. రెవెన్యూ శాఖ కూడా ఈ రీ సర్వే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి ఈ భూ సమస్యలను సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో కేవలం భూముల సర్వేకు సంబంధించి కోట్లాది రూపాయలు వెచ్చించి సర్వే రాళ్లు ఏర్పాటు చేయడమే కాకుండా ఆ సర్వే రాళ్లపై కూడా ఆ మాజీ ముఖ్యమంత్రి బొమ్మ కూడా వేసుకోవడం దారుణమన్నారు. కేవలం ఇటువంటి కార్యక్రమాలకే అప్పటి వైసీపీ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనాన్ని వృథా చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను కూడా వైసీపీ రంగులు వేసి.. కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో మరలా వేసిన రంగులు మార్చివేశారని, ఇందుకు కూడా కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనం వృదా కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు సంబంధించి పంపిణీ చేయనున్న పుస్తకాలుపై , బ్యాగులపై, బెల్టులపై ఎటువంటి ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్యమంత్రి బొమ్మలు కానీ ఏమీ లేవన్నారు. ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యమ్రంలో కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పలు సూచనలు చేశారు. అనంతరం రైతుల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరావతి, ఎంపీపీ టి. పార్వతి, కోవూరు సర్పంచ్ విజయమ్మ, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ట్రైనీ డీఎస్పీ శివప్రియ, పార్టీ నేతలు వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డిఎంపీటీసీ సభ్యులు నాగరాజు,సునీల్‌కుమార్‌రెడ్డి బాల రవి, ఎం. సుధాకర్, వెంకయ్య, నాటకరాణి వెంకట్, , కేవీ శేషయ్య, గాదిరాజు అశోక్‌కుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు, ,సాయిరెడ్డి, బెల్లంకొండ విజయకుమార్, టవి కుమార్, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకటేశ్వర్లు, జహంగీర్, జనసేన నేతలు అల్తాఫ్, మున్వర్ బాషా, బీజేపీ నేతలు పోలిశెట్టి సుబ్బారావు, ట్రాన్స్‌కో ఏఈ రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణచైతన్య, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## వాసవీమాత ఊరేగింపు హోరులో దద్దరిల్లిన కావలి

1008 మంది మహిళలు కలశాలతో ఊరేగింపు

ఊరేగింపులో ఎమ్మెల్యే దగుమాటి





**కావలి, మే13 ప్రభాతవార్త** కావలి పట్టణంలో శ్రీ కన్యకాపరమేశ్వరి మాత ఊరేగింపు హోరెత్తింది. కావలి కన్యకాపరమేశ్వరి వీధిలో వేంచేసి ఉన్న శ్రీ వాసవిమాత ఆలయ పునఃప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవాల సందర్భంగా మంగళవారం రాత్రికి 1008 మంది ముత్తయిదువులచే కలశాల ఊరేగింపు అంబరాన్నంటింది. స్థానిక సత్యనారాయణస్వామి ఆలయం నుంచి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు అమ్మవారి భారీ ఊరేగింపు సాగింది. కేరళ వాయిద్యాలు, విచిత్ర వేషధారణలు, కోలాట నృత్యాలు, అమ్మవార్ల వేషధారణలు, డ్రమ్ములు, మేళతాళాల మధ్య వాసవిమాత ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపులో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. మహిళలను అందరిని పలకరించారు. ఎమ్మెల్యే దగుమాటి ఈ ఊరేగింపులో వాసవిమాత ఆలయం వరకు నడిచారు. ఒకే కలర్ చీరలతో మహిళలు కలశాలు పట్టుకుని "జై వాసవి" అన్న నామస్మరణ హోరులో ఊరేగింపు సాగింది. కావలి పట్టణ ట్రంకురోడ్డు వాసవిమాత కటౌట్లతో నిండిపోయింది. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కమిటి ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ ఊరేగింపు కావలిని కనువిందుగా చేసింది. పట్టణంలో షాపులు మూసివేసి అందరూ పాల్గొనడంతో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నట్లు అయింది. ఈ ఊరేగింపులో అమ్మవారిని భారీగా అలంకరించారు. పోలీసు బందోబస్తు మధ్య ఊరేగింపు సాగింది. ఆల యశాశ్విత గౌరవ అధ్యక్షులు కందుకూరి వెంకట సత్యనారాయణ, ఆలయకమిటి బాధ్యుల సారథ్యం లో ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. వైశ్యప్రముఖులు వేసిన నృత్యాలు కావలిని ఎంతగానో ఆకట్టుకు న్నాయి. పట్టణంలోని వ్యాపార ప్రముఖులు, టిడిపి లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి నిమ్మలను కలిసిన సర్వేపల్లి ఎమ్మెల్యే



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో అమరావతి సచివాలయంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేగపూడి–బండేపల్లి కాలువ నిర్మాణం, సర్వేపల్లి రిజర్వాయర్ ఆధునీకరణ, కండలేరు ఎడమ కాలువ తదితర పనులకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. లస్కర్ల సమస్యల పరిష్కారంపై మంత్రి రామానాయుడితో చర్చించారు.

# అమృత ధార.. జల జాతర





**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త :** ఒకేరోజు 5 విపిఆర్ అమృత ధార వాటర్‌ప్లాంట్ల ప్రారంభం జిల్లాలో ఇప్పటివరకు 170 వాటర్ ప్లాంట్లుదప్పిక గొన్న గ్రామాలకు దాహం తీర్చుతున్న విపిఆర్ ఫౌండేషన్ పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మెట్ట ప్రాంతాల్లో ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలనే లక్ష్యంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం మంగళవారం జల జాతరను తలపించింది. ఒకే రోజు 5 వాటర్‌ప్లాంట్లను ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన సేవా కార్యక్రమాలకు మరింత ఊపు తెచ్చారు. ఉదయగిరి మండలం వెంకటరావుపల్లి, కొండాపురం మండలం బీమవర ప్పాడు ఎస్సీ కాలనీ, జలదంకి మండలంలోని చినక్రాక, 9వ మైలు, బ్రాహ్మణక్రాక గ్రామాల్లో విపిఆర్ అమృత ధార వాటర్‌ప్లాంట్లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారితో కలిసి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. బ్రాహ్మణక్రాకలో ప్లాంట్ ప్రారంభోత్సవం అనంతరం ఎంపీ వేమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. ఉదయగిరి, కొండాపురం, జలదంకి మండలాల్లో ఒకే రోజు 5 ప్లాంట్లను ప్రారంభించుకోవడం ఆనందాన్ని ఇస్తోందన్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 170 ప్లాంట్లను ఏర్పాటు చేశామని, మరో 20 ప్లాంట్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఉదయగిరి ప్రాంతానికి తన హృదయంలో ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుందని, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలి వాటర్ ప్లాంట్ ఇక్కడే ప్రారంభించామన్నారు. అలాగే దివ్యాంగులను ఆదుకునేందుకు నియోజకవర్గంలో దాదాపు 150 మందికి ట్రై సైకిళ్లు ఇచ్చామన్నారు. ఇంకా ఎవరైనా MISS అయి ఉంటే తప్పకుండా వారికి కూడా అందజేస్తామని స్పష్టం చేశారు. ఉదయగిరి ప్రాంతాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని గుర్తు చేశారు. అలాగే జిల్లాకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత ఇస్తున్నారని, అనేక ఇబ్బందులు ఉన్నా సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఒక MSME PARK ద్వారా స్థానికంగా ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. రాబోయే రోజుల్లో ఉదయగిరి ప్రాంతంలో కంపెనీలు ఏర్పాటు అయ్యి వలసలు తగ్గుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా పనిచేస్తామని స్పష్టం చేశారు.



**ఎమ్మెల్యే కాకర్ల సురేష్** మాట్లాడుతూ.. వి పి ఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ల ఏర్పాటులో ఉదయగిరి ప్రాంతానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఇప్పటికే 150 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారని, మరింత మందికి ఇచ్చేందుకు ఎంపీ వేమిరెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గవ్యాప్తంగా 8 వాటర్ ప్లాంట్లను వేమిరెడ్డి ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు అదనంగా మరో ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో అధికంగా ఫ్లోరైడ్ సమస్య ఉందని, ఈ నేపథ్యంలో విపిఆర్ అమృతధార ప్లాంట్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ పులిగుంట మధు మోహన్ రెడ్డి, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## టీం వర్క్‌తో నుడాను అన్నీ విధాలా అభివృద్ధి చేద్దాం : జేసీ కార్తీక్



**నెల్లూరు కార్పొరేషన్,మే 13 ప్రభాతవార్త:** టీం వర్క్ తో నుడాను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని జాయింట్ కలెక్టర్, నుడా వీసి కార్తీక్ తెలిపారు.మంగళవారం వీసీ గా అదనపు బాధ్యతలు తీసుకున్న అనంతరం తొలిసారి అయన కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి.. శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ ఛాంబర్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనుమతులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అధికారులకు అయన సూచించారు. మంత్రులు, చైర్మన్, కలెక్టర్ సహకారంతో నుడా అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. లేవుట్స్ లో మోలిక వసతుల కల్పనకు కృషి చేద్దామని వెల్లడించారు. లేవుట్స్ సందర్శనకు వెళ్లి ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్లాట్స్ తయారు చేద్దామన్నారు. అనధికార లేవుట్స్ వేసిన వాటిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.. ప్రభుత్వ లేవుట్స్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెంచుతున్నట్లు వివరించారు. చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నిరంతరం పని చేసే నాయకులని ,అయనతో పాటు నుడాను సమగ్రంగా అభివృద్ధి చెయ్యాల్సి న బాధ్యత అందరి మీదా ఉందన్నారు. నుడా అభివృద్ధి కోసం ఎక్కువ సమయం కేటాయిస్తానని వివరించారు. చైర్మన్ కోటంరెడ్డి మా ట్లాడుతూ జాయింట్ కలెక్టర్‌గా కార్తీక్ పరిపాలనలో ప్రత్యేక ముద్ర వేసుకుంటున్నారని అలాంటి వ్యక్తి వైస్ చైర్మన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. అందరం సమిష్టిగా పని చేసి నుడాను రాష్టంలో నెంబర్ వన్ గా తీర్చిదిద్దుమ్దని పిలుపునిచ్చారు. నుడా సెక్రెటరీ పెంచల్ రెడ్డి, టీ పీ ఓ హిమ బిందు, డి ఈ మనోహర్ రెడ్డి, ఏ ఓ ఈశ్వర్ రావు, అకౌంట్స్ ఆఫీసర్ హేమలత తదితర అధికారులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను అర్హులైన నూతన లబ్ధిదారులకు మంజూరు చేయండి

- కమిషనర్ వై.ఓ నందన్.



**నెల్లూరు కార్పొరేషన్,మే 13 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వెంకటేశ్వరపురం, అల్లీపురం, అక్కచెరువుపాడు, కల్లూరుపల్లి లే అవుట్లలోని టిడ్కో గృహాలకు సంబంధించి మరణించిన, తిరస్కరించిన, రుణాలకు అర్హత పొందని లబ్ధిదారుల గృహాలను రద్దు చేసి అర్హులైన నూతన లబ్ధిదారులకు కేటాయించాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులకు సూచించారు. టిడ్కో గృహాల రద్దు, కేటాయింపులపై టిడ్కో విభాగం అధికారులు, మెప్మా విభాగంతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కమిషనర్ నందన్ మాట్లాడుతూ మరణించిన లబ్ధిదారుల వారసులకు, రుణ అర్హత పొందని వారి కుటుంబ సభ్యులకు తొలి ప్రాధాన్యంగా గృహాలను కేటాయించాలని సూచించారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు కుటుంబ సభ్యుల్లో మంచి సిబిల్ స్కోర్ ఉన్న వారిని అర్హులుగా గుర్తించి జాయింట్ పార్టనర్ గా నమోదు చేయాలని సూచించారు. 365 చ్చ, 430 చ్చ ఇండ్ల ప్లాట్ల లోన్ల మంజూరుకు మెప్మా విభాగానికి పలు సూచనలు జారీ చేశారు. జూన్ నెల 12వ తేదీ నాటికి పెండింగ్ లో ఉన్న లోన్లు అన్నిటిని క్లియర్ చేసి, లబ్ధిదారులకు గృహాలను అందజేయాలని ఆదేశించారు. బ్యాంకు లోన్ కు అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును బ్యాంకర్లు సులభతరం చేయాలని సూచించారు. రుణాల మంజూరులో తలెత్తే వివిధ సందేహాలను నివృత్తి చేసి లోన్ అందేందుకు మెప్మా విభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ ప్రక్రియ పూర్తయే వరకు లబ్ధిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టిడ్కో డి.సి.ఓ రామ సుబ్బారావు, నగరపాలక సంస్థ హౌసింగ్ విభాగ సిబ్బంది, మెప్మా విభాగం సి.ఎం.ఎమ్, సి.ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విషానికి విరుగుడు వీపీఆర్ అమృత ధార

- గరళకంఠుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి
- నియోజకవర్గంలో 36 అమృతధార వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు
- ఒకే రోజు 5 వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం



**ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త** ఎంతో ఉన్న ఆశయంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ల ప్రారంభోత్సవం జాతరను తలపిస్తోంది. ఒకే రోజు ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ఉదయగిరి మండలం వెంకట్రావుపల్లిలో వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. మెట్ట ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చుతూ అండగా నిలుస్తున్నారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అతిథులకు పూల వర్షం కురిపిస్తూ బాణ సంచాలు పేలుస్తూ డీజే కోలాటం, బ్యాండ్ మేళం నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంబించారు. మోటార్ బటన్ నొక్కి మంచినీటిని సరఫరా చేశారు. కొళాయిలు వద్ద, మహిళలకు బిందెలతో నీటిని అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం అంటే నాకు అమితమైన ప్రేమ అని తెలిపారు. ఈ నియోజకవర్గ నుండే మొట్టమొదటి సారి వీపీఆర్ అమృతధారను ప్రారంభించానన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 170 వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశానని తెలిపారు. నియోజకవర్గంలో వెంకట్రావుపల్లితో 32 వాటర్ ప్లాంట్స్ పూర్తయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు వస్తాయని తెలిపారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అన్నను అడిగిందే తనువుగా వీపీఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌ను అందిస్తున్నారన్నారు. గరళ కంఠుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా 8 వాటర్ ప్లాంట్లను వేమిరెడ్డి ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ రోజు అదనంగా మరో ఐదు వాటర్ ప్లాంట్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో అధికంగా ఫ్లోరైడ్ సమస్య ఉందని, దీనిని అధిగమించాలంటే సోమశిల జలాల ద్వారా ఇంటింటికి కొళాయి అందించాలన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ నాయకులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, ఉదయగిరి మండల కన్వీనర్ సీహెచ్ బయన్న, బీజేపీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కదిరి రంగారావు, జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, ఎల్‌పీ రమణారెడ్డి, తుమ్మల కిరణ్‌కుమార్, ఎస్‌కే రియాజ్, సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మీ, సత్తెనపల్లి శ్రీరాములు, బొజ్జ నరసింహులు, నల్లపోగు రాజా, జనసేన రవీంద్రబాబు, బీజేపీ నాయకులు నారాయణరెడ్డి, వెంకట స్వామి, ఎంపీటీసీ సభ్యులు ప్రకాష్, గానుగపెంట ఓబుల్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు రామలక్ష్మణులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన మాలేపాటి



**దగదర్తి, మే 13, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని మంగళవారం మర్యాదపూర్వకంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు కలవడం జరిగింది. ఈ సందర్భంగా తనకు రాష్ట్ర ఆగ్రో ఇండ్రస్టీ డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. వారితో పాటు ఆర్ & బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర వ్యవసాయ, పాడిపరిశ్రమల మార్కెటింగ్ మత్స్యశాఖ మంత్రి కింజారపు అచ్చెంనాయుడులను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రంథాలయంలో చదివే పుస్తకాలతో భవిష్యత్తు నిరూప



**విడవలూరు, మే 13, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం లైబ్రేరియన్ నిరుప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రరీ విశిష్టత పుస్తకాల వల్ల ప్రయోజనం వంటి ఉపయోగాలను తెలిపారు. ఈ శిబిరములో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తక సమీక్ష, కథలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో శేఖర్ ప్రజలు పాల్గొన్నారు.

## పొగాకు గిట్టుబాటు ధరను పెంచాలి : రైతు సంఘ నాయకులు



**మర్రిపాడు, మే13, ప్రభాతవార్త :** పొగాకు గిటుబాటు ధరను పెంచాలంటూ మంగళవారం మర్రిపాడు మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ పొగాకు ధర క్వింటాకు గరిష్టంగా 28వేల రూపాయలు, కనిష్టంగా 21వేల రూపాయలు గా ఉందని దీంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పొగాకు ఉప్పత్తి పెరిగిందని దానిలో భాగంగా భారతదేశంలో పొగాకు ధర తగ్గిపోయిందని అధికారులు చెప్పడం సిగ్గుచేటన్నారు. భారతదేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసి ఏ పంటలకు కూడా సక్రమమైన మద్ధతు ధర ఇవ్వడం లేదని ధరల స్థిరీకరణ కోసం నిధులను కేటాయించడం లేదని దీనివలన రైతులు, కౌలురైతులు సంవత్సరం సంవత్సరం తీవ్రమైన నష్టాలకు లోనవుతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం కనిష్టంగా పొగాకు ధర ఈసంవత్సరం గరిష్ట ధర గా బయ్యర్స్ కొనుగోలు చేస్తున్నారని ఈ విధానానికి ప్రభుత్వ నియంత్రణ ఏమీ లేకుండా పోతుందని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని పొగాకు పండించే రైతులను ఆదుకోవాలని లేదంటే అతిత్వరలో పెద్ద ఎత్తున నిరసన , ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మూలివెంగయ్య, లక్కు కృష్ణప్రసాద్, గంటా లక్ష్మీపతి, ఆరికట్ల పుల్లయ్య, నారాయణస్వామి లు హెచ్చరించారు.. ధరా ్న కార్యక్రమానికి ముందుగానే పొగాకు వేలం కేంద్రం సూపర్నెంట్ రాజశేఖర్‌ను కలిసి రైతు సంఘం నాయకులు డిసిపల్లి పొగాకు బోర్డు కేంద్రం పరిధిలో ఉన్న గ్రామాల పరిస్థితులను గురించి, జరుగుతున్న కొనుగోలు విసయాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లురెడ్డి, బి. నాగేశ్వరరావు, మహ్మద్ గౌస్, జి. తిరుపతి, సుధాకర్, మర్రిపాడు, తిక్కవరం క్లస్టర్ ఇతర క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

## 17న మండల సర్వసభ్య సమావేశం



**అనుమసముద్రంపేట, మే13, ప్రభాతవార్త:** అనుమసముద్రంపేట మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ అధ్యక్షురాలు బొయళ్ళ పద్మ జారెడ్డి అధ్యక్షతన జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ప్రసాద్ తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు జరిగే ఈసమావేశంలో తాగునీరు, ఎంజిఎస్ఆర్ఇజిఎస్, వైద్య, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, పంచాయతీరాజ్, గృహనిర్మాణశాఖ, వ్యవసాయ, జలవనరులు, ఐసిడిఎస్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరుగుతుందన్నారు. ఈసమావేశానికి ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొనాలని ఎంపిడిఓ ప్రసాద్ కోరారు.

## వేసవి విజ్ఞాన శిబిరం



**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త– వైద్యం :** వేదాయపాలెంలోని జనశక్తి నగర్‌లోని గ్రంధాల యంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతుల్లో మంగళవారం తరగతులు నిర్వహించారు. పిల్లల మానసిక వికాసానికి వారి శారీరక ధారుద్యానికి సామాజిక అవగాహనకు సోదరత్యభావాలను పెంపొందించేందుకు వేసవి సెలవుల్లో పిల్లల యొక్క అమూల్యమైన సమయాన్ని ఆటలు, పోటీలు, కథలు చిత్రలేఖనం శాస్త్రీయ పద్దతులతో 1వ తేదీ మేడే రోజును పురస్కరించుకుని ప్రారంభించుకున్నారు. ప్రతి రోజు 4.30 నుండి 7గంటల వరకు సాగుతుంది. 20 నుండి 25 మంది పిల్లలు పాల్గొంటున్నారు. 0 క్లాస్ నుండి 9క్లాస్ వరకు పిల్లలు పాల్గొంటున్నారు. ఈనెల 11న మదర్స్‌డే రోజు అమ్మ ప్రేమను డ్రాయింగ్ మిపంలో వారి వారి తల్లులకు గిఫ్ట్‌గా ఇవ్వడం జరిగింది.

## త్వరలో ప్రెస్‌క్లబ్‌కు శంకుస్థాపన



**కావలి, మే13 ప్రభాతవార్త :** ప్రెస్‌విలువలను దిగజార్చిన రాజకీయనాయకులకు బుద్ధిచె ప్పేవిధంగా త్వరలో ప్రభుత్వ అధికారుల సమక్షంలో, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకుల సమక్షంలో జిల్లా ప్రెస్‌కు సంబంధి ంచినటువంటి యూనియన్ ప్రెసిడెంట్లను అందరిని కూడా కావలికి ఆహ్వానించి కావలిలో ఉన్నటు వంటి అందరి విలేకరుల సమక్షంలో కావలిలో ప్రెస్‌క్లబ్‌కి శంకుస్థాపన చేస్తానని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియచేశారు. కావలి తెలుగుదేశాపార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు. సమాజంలో ఉండేటటువంటి సమస్యలను వెలుగెత్తిచాటి ప్రజలను చైతన్యపరిచేటటువంటి ప్రెస్‌పేరు చెప్పి 2020 ఏప్రిల్ 11వ తేది అర్ధరాత్రి ప్రెస్‌కి ఒక కళంకాన్ని తెచ్చి, ప్రెస్‌ముసుగులో కొంతమంది చేసినటువంటి దురాగతానికి అమృత పథకం ఫైలాన్ ప్రాజెక్టుకు సంబంధించినటువంటి స్థూపాన్ని కూల్చిన ముద్దాయిలను అరెస్ట్‌చేసిన కావలి పోలీసువారిని, జిల్లా ఎస్పీని అభినందిస్తున్నామని తెలియచేశారు. కావలి ప్రెస్‌ప్రతినిధులు ఎవ్వరుకూడా పొరపాటుచేసే వ్యక్తులు కాదని ప్రెస్‌ముసుగులో కొంతమందిని ప్రలోభపెట్టి రాజకీయనాయకులు చేసిన రాజకీయ చదరంగంలో అమృతపథకం ఫైలాన్‌ను కూల్చడం జరిగిందని తెలియచేశారు. వారిని కనిపెట్టి మీడియా యొక్క విలువలను కాపాడిన పోలీసు ఉన్నతాధికారులందరిని కూడా అభినందిస్తున్నానని తెలిపారు. నూతనంగా శంకుస్థాపన చేసే ప్రెస్‌క్లబ్ నిజమైన ప్రెస్‌క్లబ్ అనే విధంగా, కావలిలో సంఘసేవ చేసేటటువంటి అన్ని ప్రజాసంఘాలను, అన్ని పార్టీల నాయకులను, అందరి ప్రెస్‌వాళ్లను, అధికారులను ఆహ్వానించి ఒక వేదికపై ప్రెస్‌క్లబ్‌కు భూమిపూజ కార్యక్రమాన్ని దొంగచాటుగా కాకుండా, దుర్మార్గమైన పనులతో కాకుండా అధికారుల అనుమతులతో ప్రభుత్వ స్థలంలో ప్రెస్‌క్లబ్‌ను కట్టివ్వబోతున్నామని తెలిపారు. తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడూ కూడా ప్రెస్‌వారిని గౌరవిస్తుందని, ఎల్లవేళలా ప్రెస్‌కి అండగా ఉంటుందన్నారు. సమాచారాన్ని అందించడంలో కాని, విలేకరులు ఇచ్చినటువంటి సూచనలను పాటించడంలోకాని, సమాజంలో ఉన్నటువంటి లోపాలను వెలుగెత్తిచాటినపుడు దానిని సాదరంగా ఆహ్వానించడంలో ఎప్పుడూకూడా కావలి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ సాదరంగా ఆహ్వాని స్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్రకార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతు గంటి అలేఖ్య, మాజీ సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## డిసిపి పద్మజకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు




**నెల్లూరు కార్పొరేషన్, మే 13 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం డిప్యూటీ సిటీ ప్లానర్ గా విధులు నిర్వహిస్తూ విశాఖపట్నంకు బదిలీపై వెళ్తున్న కె. పద్మజను టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం జరిగిన ఈ సభకు కమిషనర్ వై.ఓ నందన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ ప్రణాళిక విభాగం డిసిపి హోదాలో పద్మజ అందించిన సేవలను కమిషనర్ ప్రశంసించారు. రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల తొలగింపు, అధికారలే అవుట్ల పై చర్యలు తదితర అంశాలపై డి.సి.పి గా ఆమె తీసుకున్న విధాన నిర్ణయాలను కమిషనర్ కొనియాడారు. అధికారులు ,ఉద్యోగులు ,సిబ్బంది ,ఎల్.టి. పిల మన్నలు కూడా పొందడం చాలా సంతోషమని తెలిపారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగం, వార్డు సచివాలయ ప్లానింగ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు, ఎల్టిపీలు, ఇంజనీర్లు డిసిపి పద్మజను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహ న్ రావు, నుడా సి.పి.ఓ. హిమబిందు, ఏ.సి.పి వేణు, వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులైజేషన్ కార్యదర్శుల సిబ్బంది , ఎల్. టి.పిలు పాల్గొన్నారు.

## బాలికల బంగారు భవితకు కిషోర వికాసం



**జలదంకి, మే13, ప్రభాతవార్తః** కిషోర వికాసం బాలికల బంగారు భవిషత్‌కు దోహదపడుతుందని ఐసిడిఎస్ బ్రాహ్మణక్రక సెక్టారు ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ అరుణ పేర్కొన్నారు. జలదంకి మండలం కమ్మవారిపాళెం ఎస్‌సి అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం కిషోర వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ సూపర్‌వైజర్ మాట్లాడుతు ఇది 12,18సంవత్సరాల వయస్సు కలిగిన కౌమార బాలికలకు వివిద యుక్తవయస్సు సమస్యలపై అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడిందన్నారు. ఈశిక్షణా కార్యక్రమం సద్వినియోగం చేసుకొని బాలికలు పూర్తిస్థాయిలో సన్నద్ధమైతే ఉజ్వలఆరోగ్యకరమైన సాదికారిత దిశగ పయనించవచ్చని పిలుపినిచ్చారు. ప్రతి ఆడబిడ్డ కిషోర వికాసం ఎందుకు ఏమిటి అన్నదానిపై దృష్టిపెట్టి ఆలోసించాలని కోరారు. అంతేకాకుండ పల్లెల్లో బాల్యవివాహాలను అరికట్టేందుకు తగువిదంగ అడుగులు పడతాయని స్పష్టంచేశారు. పల్లెప్రాంత బాలికలు చదువులలో చురుకుగ వుంటే ఉన్నతచదువులను అభ్యసించి తద్వార తమ జీవితాలకు బాటలు వేసు కోవచ్చని అన్నారు. కావున కమాన్ బాలికలార ముందడుగు వేయండి సద్వినియోగం చేసుకోండని కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి కేంద్ర నిర్వాహకురాలు కవిత, ప్రధానగ్రామ అంగన్‌వాడి కార్యకర్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవం..నృసింహుని తెప్పోత్సవం

### ..బ్రహ్మోత్స వాలలో చివరి రోజు తెప్పపై నృసింహుని విహారం

**పెంచలకోన(రాపూరు), మే13ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాలలో చివరిరోజైన మంగళవారం రాత్రి స్వామి వారు ఉభయ దేవేరులతో కలసి పుష్కరిణిలో తెప్పపై విహరించారు. ఇందులో బాగంగా స్వామి వారి మండపం నుండి స్వామి అమ్మవార్లను పుష్కరిణి వద్దకు తీసుకోని పలురకాలైన పుష్పాలు, విద్యుత్ దీపాల ఒకరణలో శోభాయమానంగా వెలిగిపోతున్న తెప్పపై స్వామి, అమ్మవార్లను ఉంచి ఉభయదారులైన మేడికోండ పద్మా మోహన్ చౌదరి, స్నేహ దంపతులు పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని తెప్పపై వున్న స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ఉభయదేవేరులతో తెప్పపై విహరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మోత్స వాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, నూతలపాటి శ్రీధర్ నాయుడు, సేవా కమిటీ సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్, టిడిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, పలువురు పాలకమండలి సభ్యులు, ఉభయ దాతలు, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ఆలయ ముఖ్య అర్చక స్వామి శశి స్వామి పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## అశ్వ వాహనంపై శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుడు

### ..ధ్వజావరోహణతో ముగిసిన బ్రహ్మోత్స వాలు

పెంచలకోన(రాపూరు), మే13ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్స వాలలో చివరిరోజైన మంగళవారం రాత్రి 8 గంటలకు శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారు అశ్వహనంపై కోనలో విహరించారు. ఈ సందర్భంగా ముందుగా స్వామి వారికి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని అశ్వవాహనంపై వుంచి కోనలో అశ్వవాహనోత్స వం నిర్వహించారు. రాత్రి 11 గంటలకు బ్రహ్మోత్స వాలు సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజస్థంబంపై ఎగురవేసిన గరుత్మంతునికి పూజలు నిర్వహించి ధ్వజావరోహణం నిర్వహించారు. దీంతో స్వామి వారి బ్రహ్మోత్స వాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ బ్రహ్మోత్స వాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సేవా కమిటీ సభ్యులు పీర్ల సోమయ్య యాదవ్, పలువురు సేవా కమిటీ సభ్యులు టీడీపి రాపూరు మండల నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరం రెడ్డి మధుసూధన్ రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు వున్నారు. నేడు గోనుపల్లికి స్వామి, అమ్మవార్లుశ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి బ్రహ్మోత్స వాలు ముగియడంతో స్వామి వారు ఉభయదేవేరులుతో కలసి బుదవారం తిరిగి గోనుపల్లి గ్రామానికి చేరుకోనున్నారు. రాత్రి గోనుపల్లిలో స్వామి వారికి గ్రామోత్స వం నిర్వహిస్తారు.

## మృతుని కుటుంబానికి రాజా రెడ్డి ఆర్థిక సాయం



**గోనుపల్లి(రాపూరు), మే13ప్రభాతవార్త:** రాపూరు మండలంలోని గోనుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఈగా రాజారెడ్డి మంగళవారం గ్రామంలోని బోంతల సంఘానికి చలంచర్ల వెంకటసుబ్బయ్య మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాహాయాన్ని ఆందజేశారు. గ్రామానికి చెందిన రాజా రెడ్డి గ్రామంలో పేదలు మృతి చెందితే వారి అంత్యక్రియల నిమిత్తం రూ. 5వేలు ఆందజేస్తూ తన ఔదార్యన్ని ప్రదర్శిస్తున్నారు. పేదలకు ఆర్థికసాయం అందిస్తున్న ఈగా రాజా రెడ్డిని అభినందిస్తున్నారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే





**సైదాపురం, మే 13, ప్రభాతవార్త** రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సైదాపురంలోని ప్రైమరీ స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభించారు. అనంతరం పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా వారిని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. అందులో భాగంగా మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చి పూర్తిగా టైలరింగ్ మిషన్ ఉచితంగా అందించబడుతుందని అన్నారు. మండలంలో 100మందికి గాను 102 మంది దరఖాస్తు చేసుకోగా వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంత మంది దరఖాస్తు చేసుకున్న టైలరింగ్ మిషన్ ప్రతి ఒక్కరికి వచ్చేలా బాధ్యత తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఏ. నిర్మల, ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, తహశీల్దార్ ఈగ రమాదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, టీడీపీ సీనియర్ నాయకులు పెమ్మసాని దిలీప్ చౌదరి, అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, వరదబండి వెంకటేశ్వరరెడ్డి, కీర్తిపాటి రాజశేఖర్‌రాజు, కేపీ రాజు, వరిగొండ్ల సురేంద్ర, శ్రీనివాసులు నాయుడు, రాఘవరెడ్డి, విజిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ వసూళ్లకు అత్యంత ప్రాధాన్యత కల్పించండి

## - కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మే 13 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించేందుకు, అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవసరమైన నిధులను పన్నుల ద్వారా సేకరించిన మొత్తాలనుంచే కేటాయించగలమని, కావున రెవెన్యూ వసూళ్లకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని వై.ఓ నందన్



రెవెన్యూఅధికారులు, వార్డ్ అడ్మిన్ కార్య దర్శులను సూచించారు. రెవెన్యూశాఖ వారాంతపు సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రీసర్వే ద్వారా సేకరించిన వివరాల ద్వారా భవనాల పన్నులను అప్డేట్ చేయాలని సూచించారు. ఇప్పటికీ అసెస్మెంట్ లేని ఆస్తులను గుర్తించి పన్నులను నిర్దేశించాలని, పన్ను పరిధిలోకి వచ్చే అన్ని ఆస్తులను గుర్తించి పన్నులు విధించాలని ఆదేశించారు. అన్ని డివిజనులలో పునరుద్దరించనున్న పన్నుల వివరాలను స్టాంపులు రిజిస్ట్రేషన్ ప్రభుత్వ విభాగాన్ని సమన్వయం చేసుకుంటూ సచివాలయం వారీగా ఆన్లైన్ చేయాలని సూచించారు. డబల్ ఎంట్రీలు, నాట్ ట్రేసబుల్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఆస్తులు, రోడ్ వైడనింగ్ లో పోయిన ఆస్తుల గత 5 సంవత్సరాల వివరాల నివేదికలను సచివాలయం వారీగా త్వరితగతిన అందజేయాలని కమిషనర్ కార్యదర్శులను ఆదేశించారు. సచివాలయాల మేరకు నిర్దేశించిన లక్ష్యాలను అడ్మిన్ కార్యదర్శుల ద్వారా పూర్తి చేయించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. నోటీసులకు కూడా స్పందించని మొండి బకాయిదారులకు చెందిన ఆస్తులకు సంభందించిన విద్యుత్ కనెక్షన్లను తొలగించాలని నిర్దేశించారు. రెవెన్యూ వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహ రించిన వారు, విధులలో మెరుగైన పనితీరు కనబరచని వారు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలలో అలసత్వం వహించిన కార్యదర్శులపై శాఖా పరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సకాలంలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలి



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసి ఉన్న విద్యా పరమైన పుస్తకాలు, బ్యాగ్‌లను సమగ్ర శిక్ష సీఎంవో కె. పెంచలయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సకాలంలో వాటిని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసేలా తగు చొరవ తీసు కోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన బ్యాగ్‌ల నాణ్యతను పరిశీలించి క్వాలిటీ బాగున్నాయని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రహీమ్ , సీఎంఆర్‌టీలు ఉన్నారు.

## సమాజాభివృద్ధికిలో విద్యే కీలకం




**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే విద్య ఒక్కటే ప్రధాన ఆయుధమని, దీనిని దృష్టిలో పెట్టుకుని కిశోర బాలికలు తప్పక చదువుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు సెక్టార్, వేగూరు సీతారామపురం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా బాలికలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బల కార్మికులుగా ఉండకుండా ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకోవాలన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శి ఎం. శైలజ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే బాలికలు వివాహం చేసుకోవాలని, బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. చిన్న పిల్లలపై లైంగికంగా వేధించిన వారికి పోక్సో చట్టం ద్వారా అమలయ్యే శిక్షలపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె. వసంతమ్మ, వెంకటరమణమ్మ, ఆయాలు ఉన్నారు.

## చిన్నారులకు సీపీఎం ఘన నివాళులు



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** కోవూరులోని ఎన్‌టీఎస్ గేట్ వద్ద నివశిస్తున్న చందు, నందు అనే ఇరువురు అన్నదమ్ములు సంగం మండలంలోని బంధువుల ఇంటికి వెళ్లి సోమవారం కనిగిరి రిజర్వాయర్‌లో ఈతకు వెళ్లి మృతిచెందడం విదిత మే. ఈ మేరకు వారిరువురి మృత దేహాలను మంగళవారం వెలికి తీశారు. ఈ మేరకు కోవూరులోని ఇంటికి చేరుకున్న ఆ చిన్నారుల మృత దేహాలకు సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. వీరి తండ్రి భవన నిర్మాణ కార్మికుడు కావడంతో ప్రభుత్వం ద్వారా ఏమైనా సహాయ సహకారాలు అందించేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ఈ-శ్రమ్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** అసంఘటిత కార్మిక రంగంలో పనిచేసే కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌ను కార్మిక శాఖ ప్రవేశపెట్టిన ఉచిత నమోదు కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకో వాలని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ గౌస్ బాషా అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం కోవూరు ఎంపీ డీవో శ్రీహరిరెడ్డితో ఈ-శ్రమ్ పోర్టల్‌కు సంబంధించి ప్రత్యేకంగా చర్చిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో చేరే ప్రతి కార్మికునికి 12 అంకెలు గల గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి కార్మికులకు ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం ద్వారా అందించే అన్ని రకాల సామాజిక భద్రతా పథకాలు, వివిధ సంక్షేమ పథకాలు వారికి అందుతాయన్నారు. ఈ శ్రమ్‌లో నమోదు చేసుకున్న ప్రతి కార్మికునికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన పథకం కింద ప్రమాదం జరిగి మరణించినా.. అంగవైకల్యం సంభవించినా 2 లక్షల వరకు ప్రమాద బీమా వారికి అందుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హత కలిగిన అసంఘటిత కార్మికులు ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకునే కార్మికునికి ఈకేవైసీ కలిగిన ఆధార్, ఆధార్ అనుసంధానమైన మొబైల్ ఫోన్ నెంబర్, బ్యాంక్ ఖాతా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ నమోదు కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల్లో గానీ, పోస్టాఫీస్‌లో గానీ నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నమోదుకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నమోదు చేసుకున్న వారికి 12 అంకెలు గల యూనివర్సల్ ఐడీ నెంబర్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి అనిల్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా కలశస్థాపన ఉత్సవాలు ప్రారంభం





**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్స వాల్లో భాగంగా మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్య ంలో అభిషేక పూ జలను సాం ప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్స వాలను పురస్కరించుకుని మండపారాధన, కలశ స్థాపన కార్యక్రమాలను సాంప్రదా య బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి నాగవల్లి పత్రా లోనూ, పంచామృత స్తపన సహస్ర నా మార్చన కార్యక్రమాలను అత్యంత భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్స వాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఉభయకర్తలుగా కోవూరు బ్రహ్మానందం జ్ఞాపకార్థం వారి కుమారుడు సాయిపవన్, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు నాగేశ్వరరావు స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



కోవూరు, మే 13 ప్రభాతవార్త : కోవూ రులోని గాం ధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల్లో భా గంగా మంగళవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాం తాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపం దువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పున: నిర్మాణ దాత కాటంరెడ్డి కృ ష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, లక్ష్మి దంపతులు, ఆలయ కార్యని ర్వాహణ అధికారి దర్గయ్య, భక్తులు ఉన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ WE, SHAIK MAHAMMAD RIYAZ (Father) & SHAIK ASHRAFUNNISA (Mother), R/o 25/3/1315, 3rd Street Pragathi Nagar, Podalakur Road Nellore-524004, have changed my minor son's name from SHAIK FASAL UR RAHAMAN (old name) to SHAIK AYAN (new name) For all Purposes.
(Ro.No. 5565)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## భవిష్యత్ కోర్సులపై దృష్టి సారించాలి



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు ప్రభుత్వ ఐటీఐలో చేరి తమ భవిష్యత్తును మరింత తీర్చిదిద్దుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ డీకే నౌషాద్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశం మందిరంలో మంగళవారం ఇటీవల పదవ తరగతిలో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం బాలికల ఐటీఐలో వారికి ఉపయోగపడే అనేక కోర్సులను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని, వీటిని వారు పరిశీలించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ కోర్సుల్లో చేరే వారికి ఉపకార వేతనం కూడా ప్రభుత్వం ద్వారా వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థినులు ప్రభుత్వ ఐటీఐ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయిని ఝూన్సీరాణి మాట్లాడుతూ విద్యార్థినులు ఈ కెరియర్ గైడెన్స్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని భవిష్యత్తుకు ఉపయోగపడే కోర్సులపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## మోటార్ సైకిల్, కంటైనర్ ఢీ

### - ఇరువురు యువకులకు తీవ్రగాయాలు



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** కోవూరులోని సాయిబాబా గుడి సమీపంలో ఉన్న జాతీయ రహదారి ప్రాంతంలో బ్రిడ్జిపై మంగళవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కావలి వైపు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ బ్రిడ్జిపై ఆగి ఉన్న కంటైనర్‌ను వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో కొడవలూరు మండలం నాయుడుపాలెం గ్రామానికి చెందిన మదన్, కిషోర్‌లకు తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు విషయం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, హైవే సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన ఇరువురిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. జాతీయ రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా హైవే పోలీసులు చర్యలు చేపట్టారు.

## ప్రచార ఆర్భాటాల కోసమే చలివేంద్రాలు



**సైదాపురం, మే 13, ప్రభాతవార్త** వేసవి కాలం సందర్భంగా వివిధ అవసరాల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కొంత మంది అధికారులు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల దగ్గర కొందరి సహకారంతో చలివేంద్రాలు ఇటీవల ఏర్పాటు చేశారు. అయితే కొన్ని చోట్ల చలివేంద్రాల్లో తాగేందుకు నీటి సదుపాయం లేని పరిస్థితి నెలకొంది. కేవలం పబ్లిసిటి ప్రచార ఆర్భాటాల కోసం హడావుడిగా చలివేంద్రాలు ప్రారంభించి రెండు రోజులు మాత్రమే తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేసి అనంతరం ఖాళీ కుండలు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజాపరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న వెలుగు కార్యాలయంలో గత పది రోజుల క్రితం ఏపీఎం, వెలుగు సిబ్బంది ఓవర్ పబ్లిసిటి చేస్తూ ప్రచార ఆర్భాటం నిర్వహించి చలివేంద్రం ఏర్పాటు చేశారు. అయితే పది రోజులు కూడా గడవకముందే మొత్తం చలివేంద్రాన్ని ఎత్తేసిన సంఘటన నెలకొంది. కేవలం ఫోటోలు కోసం, పబ్లిసిటి కోసం మాత్రమే చలివేంద్రాలు ఏర్పాటు చేసి తూతూ మంత్రంగా కొనసాగించారు. జిల్లా అధికారుల మెప్పుపొందడానికి మాత్రమే ఈ చలివేంద్రాలు ఏర్పాటు చేశారనే విమర్శలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.

## రీ సర్వే రైతులకు ఉపయోగకరం




**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వే రైతులకు ఎంతో ఉపయోగకరమని నెల్లూరు ఆర్డీవో నాగసంతోష్ అనూష తెలిపారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో మంగళవారం రీసర్వేకు సంబంధించి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ భూముల రీసర్వే గ్రామ సభలు జరుగుతు న్నాయని, రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే లిఖితపూర్వకంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. వాటిని నిశితంగా పరిశీలించి పారదర్శకంగా వాటిని పరిష్కరించేలా రీ సర్వే అధికారులు దృష్టి పెడతారన్నారు. ఈ రీ సర్వే కార్యక్రమం వలన ప్రభుత్వ భూములను కూడా గుర్తించే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రభుత్వం అందించిందని, దీనిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యమ్రంలో కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, పలు సూచనలు చేశారు. రైతుల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరావతి, ఎంపీపీ టి. పార్వతి, కోవూరు సర్పంచ్ విజయమ్మ, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ట్రైనీ డీఎస్పీ శివప్రియ, పార్టీ నేతలు వేగూరు సుబ్బా నాయుడు, కరేటి శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెంచలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బాలరవి, ఎం. సుధాకర్, వెంకయ్య, నాటకరాణి వెంకట్, సీహెచ్ పెంచలయ్య, కేవీ శేషయ్య, గాదిరాజు అశోక్‌కుమార్, పిచ్చిక మధుసూదన్‌రావు, ,సాయిరెడ్డి, బెల్లంకొండ విజయకుమార్, టవి కుమార్, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, జహంగీర్, జనసేన నేతలు అల్తాఫ్, మున్వర్ బాషా, బీజేపీ నేతలు పోలిశెట్టి సుబ్బారావు, ట్రాన్స్‌కో ఏఈ రమేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణచైతన్య, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కనులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## పేదల భూ సమస్యలపై చర్యలు తీసుకుంటాం : తహసిల్దార్



**కొడవలూరు, మే 13, ప్రభాతవార్త :** మండలంలోని పెయిలపాలెం గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి బొడ్డువారిపాలెం గ్రామంలో సుమారు 60 ఎకరాల అసైన్మెంట్ పొలంను సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని ఆ భూమికి అనుమతులు ఇవ్వాలని గ్రామస్తులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం వెళ్లి తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డికి వినతిపత్రం అందజేసి వేడుకున్నారు. దీంతో తహసిల్దార్ స్పందించి ప్రభుత్వ భూమిని గుర్తించి పై అధికారులకు సమస్యను తెలియపరచి చర్యలు తీసుకుంటామని ఆమె తెలియజేశారు.

## వినికిడి యంత్రాలు అందచేసిన ఎమ్మెల్యే



**కొడవలూరు మే 13 ప్రభాతవార్త** స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వ కృత్రిమ అవయవాల సంస్థ ఆలింకో కొడవలూరు మండలం వాసులకు వినికిడి యంత్రాలు మంజూరు చేశారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని ఎమ్మెల్యే నివాసంలో రెడ్డిపాళెం, మానేగుంటపాడు గ్రామాలకు చెందిన బధిరులైన పిండి తిరుపతయ్య, రుద్రకోట క్రిష్ణయ్య, మాల కొండయ్యలకు వినికిడి యంత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల నాయకులు వినీల్ రెడ్డి, గునపాటి మధుసూదన్ రెడ్డి, మండల ఇంచార్జ్ ముంగమూరు శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిణయం.. పరమానందం..
## నయనానందకరంగా సీతారాముల కల్యాణం



**కోవూరు, మే 13 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు, రాఘవాచార్యులు, పర్యవేక్షణలో అత్యంత వైభవంగా కొనసాగింది. కోదండరాముడు , సీతమ్మ తల్లి పెళ్లికుమారుడు, పెళ్లికుమార్తెలుగా ఆశీనులైన వేళ ఆ కల్యాణ వేడుకను కనులారా వీక్షించిన భక్తజనం పులకించిపోయారు. ఈ కళ్యాణ వేడుకలో ఒక్కో ఘట్టాన్ని రుత్వికులు ఆసాంతం వివరిస్తూ సీతారాముల శిరస్సుపై జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సుమూహుర్తం వేళ అలంకరించిన ఈ దృశ్యాన్ని చూసి భక్తులు పరవశులయ్యారు. మాంగల్యం తంతునానేనా.. లోకరక్షణ హేతునా అనే మంత్రం వినిపించగానే సీతమ్మవారిని కోదండరాముడు మంగళసూత్ర ధారణతో పరిణయమాడిన వేళ భక్తులు రెండు చేతులతో నమస్కరించారు. ఆ ప్రాంగణమంతా సీతారాముల నామస్మరణతో మారుమోగిపోయింది. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న భక్తులు పెద్ద సంఖ్యలో కానుకలు చదివించారు. మాజీ సీడీసీచైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డితో పాటు రుత్వికులు, పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు.








## దాన కర్ణుడు ఎంపీ విపిఆర్






**కొండాపురం, మే 13, ప్రభాతవార్త :** మండలంభీమవరప్పాడులో విపిఆర్ అమృతధారను ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందించడం ఆనందాన్నిచ్చింది నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దాన కర్ణుడు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కొనియాడారు. మంగళవారం కొండాపురం మండలం భీమవరప్పాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ అమృతధార వాటర్ ప్లాంట్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు .రిబ్బన్ కటింగ్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించారు. మహిళలకు బిందెలతో అమృతధారవాటర్‌ను అందజేశారు. ఎంపీ వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయడం సులభమని, వాటి మెయింటెనెన్స్ చేయడం చాలా కష్టమన్నారు. దాని కోసం ఒక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికలాం గులకు నియోజకవర్గంలో 150 ట్రైసైకిళ్లు అందజేశానని, ట్రై సైకిళ్లు అందజేయడం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఇంటికే పరిమితమైన దివ్యాంగులు జనజీవనంలో తిరుగుతున్నారన్నారు. పేదలను ఆదుకు నేందుకు నేనెప్పుడూ ముందుంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఫ్లోరైడ్ సమస్యను అధిగమించేందుకు విపిఆర్ అమృతదార వాటర్‌ప్లాంట్ ఒక ఆయుధం అన్నారు. అడగంగానే అన్ని ఇస్తున్న శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా గ్రామస్తులు ఎంపీ వేమిరెడ్డికి, ఎమ్మెల్యే కాకర్ల ఘన స్వాగతం పలికారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్ను బోయిన చంచలబాబు యా దవ్, మండల కన్వీనర్ మావిళ్ళఓంకారం, బోట్ల గుంట హరిబాబు,మాజీ జెడ్పిటిసి సభ్యులు దామ మహేశ్వరరావు, జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, యారవ కృష్ణయ్య నాయుడు, చాగంటి కృష్ణ, జూపల్లి రాజారావు, పోలినేని చంద్రబాబు, టెలికాం అడ్వైజర్ కమిటీ సభ్యులు తాటికొండ అనూష, పూసల వెంగప నాయుడు, కొండలరావు అల్లిక మధు బిజెపి మండల అధ్యక్షులు మల్లికార్జున టిడిపి మండలకన్వీనర్ నారాయణ,గంట నరసింహులు జనసేన మండల అధ్యక్షులు ఆకుల వెంకట్ మాజీ ఎంపీపీ పోలినేని చంద్ర, చెంచు నాయుడు ఉన్నారు.

## అనపగుంట పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, మే13 ప్రభాతవార్త** కావలి పట్టణం వైకుంఠపురంలోని అనపగుంట పూడికతీత పనులను అధికారులు, పార్టీనాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి స్థానిక ప్రజలతో మాట్లాడారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అనపగుంటలోకి మురుగునీరు చేరకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పూడికతీత పనులవలన సమీపంలోని బావులనీరుకూడా కలుషితం కాకుండా ఉంటుందని తెలిపారు. ప్రజలు, అధికారులు అందరి సూచనలతో అనపగుంటకు ఒక కొత్తరూపం తీసుకువస్తామని తెలిపారు. డ్రైనేజి మళ్లింపు, అనపగుంట సుందరీకరణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలుగోళశాంభవి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా :ఎమ్మెల్యే



**కావలి, మే13 ప్రభాతవార్త** కావలి ప్రజలు గ్రామదేవతగా కొలుచుకునే శ్రీ కలుగోళశాంభవి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని కా వలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలి పారు. ఎమ్మెల్యే దగుమాటి మంగళవారం ఆల య అధికారులు, నాయకులతో కలిసి కలుగోళ శాంభవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించుకు న్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆల య కమిటి సభ్యులు ఎమ్మెల్యే దగుమాటిని ఆ హ్వానించి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే దగుమాటి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులతో, స్థానికులతో చర్చించారు. కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న విధంగానే కలుగోళశాంభవి అమ్మవారి ఆలయాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తామని తెలియచేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనలో శ్రీవారికి వైభవంగా వసంతోత్సవాలు
### ..చక్రతళ్వార్‌కు చక్రస్నానం

**..స్వామి వారి మూలమూర్తికి అభిషేకం**



**పెంచలకోన(రాపూరు),మే13ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో బాగంగా మంగళవారం స్వామి వారికి వసంతోత్సవాలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి,అమ్మవార్లకు వసంతోత్సవాలు నిర్వహిం చారు. బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఉపకమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి, ఇతర అర్చక స్వామలు, భక్తులు,సేవా కమిటీ సభ్యులు ఒకరిపై ఒకరు రంగురంగుల వసంతాలను చల్లుకొన్నారు. ఛైర్మన్,ఇఓ, అర్చకులు గిరిజన మేళాలు వాయిస్తూ ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులను,స్వామి వారి చక్రతళ్వార్‌ను స్వామి వారి ఉద్యానవన మండపంలోకి తీసుకోని వచ్చి అక్కడ స్వామి అమ్మవార్లకు, పలు రకాలైన అభిషేకాలు, కళశాభిషేకాలు నిర్వహించారు.తదుపరి స్వామి వారి పుష్కరిణిలో స్వామి వారి చక్రతళ్వార్‌కు పూజలు నిర్వహించి చక్రస్నానం నిర్వహించారు. స్వామి వారి చక్రతాళ్వార్‌తో పాటు ఛైర్మన్,ఇఓ,అర్చక స్వాములు,సేవా కమిటీ సభ్యులు, భక్తులు గోవింద నామస్మరణలు చేస్తూ చక్రస్నానాలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి ప్రధాన ఆలయంలో స్వామి వారి మూలమూర్తికి అభిషేకాలు నిర్వహించారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ సతీమణి సింధు, సేవా కమిటీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత దంపతులు, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ,దేవాదాయ శాఖ ఇఓ నూతలపాటి శ్రీధర్ నాయుడు, సేవా కమిటీ సభ్యులు, పీర్ల సోమయ్య,పెమ్మసాని సుగుణమ్మ,మేడికోండ పద్మా మోహన్ చౌదరి,స్నేహ దంపతులు,టిడిపి నాయకుడు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, తదితరులున్నారు. స్వామి వారి పూజా, కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో తిరుమల వేదపాఠశాల పంచరాత్ర ఆగమ పండితులు రామానుజాచార్యులు పర్యవేక్షణలో అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి,మోక్షజ్ఞ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.



## ప్రొఫెసర్ గా మారిన ఎమ్మెల్యే



**బుచ్చి మే 13 ప్రభాతవార్త** విద్యార్థులు చదువు అయిపోయిన తరువాత ఉద్యోగం ఏలా సంపాదించుకోవాలి ఏటువంటి ఉద్యోగం సంపాధించుకోవాలి వచ్చిన అవకాశాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి అన్న విషయాలన్ని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రొఫెసర్‌గా మారి విద్యార్దులకు కెరీర్ గైడన్స్ గురించి తెలియజేశారు. బుచ్చిరెడ్డిపాళెం సిద్దార్ధా జూనియర్ కళాశాల ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అబివృద్ది సంస్ద ఆద్వర్యంలో జరిగిన జాబ్ మేళాలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆమె మాట్లాడినంతసేపు జాబ్ మేళాకు వచ్చిన నిరుద్యోగులు, కళాశాల విద్యార్దులు,నాయకులు మంత్రముగ్ధులై విన్నారు. అందరు ఏసి గదులలోనే ఉద్యోగాలు రావాలను కంటే రావని అన్నారు. ముందుగా వచ్చిన ఉద్యోగంలో చేరి తల్లిదండ్రులను ఆనందింపచేయాలని సూచించారు.ఉద్యోగం చేస్తు మరో ఉద్యోగం కోసం అన్వేషించాలని మీరు అనుకున్న లక్ష్యాలు చేరాలనినిరుద్యోగులకు ఎమ్మెల్యే సూచిం చారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇటీవల ఇంట ర్‌లు మంచి మార్కులు సాధించిన సిద్దార్ధా కాలేజి విద్యార్దినులు సీనియర్ ఇంటర్‌ఎంపిసి గ్రూప్ నం దు బి.వి నిలయ బానుశ్రీ, పి. శ్రీమేఘన. ఎ.ప్రతీక, జి.వైష్ణవి,లకు ఎమ్మెల్యే నగదు ,మెంమోటో అందజేశారు. అనంతరం చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్య రాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు దాతృ త్వానికి నిర్వచనం అని అన్నారు.ఈ సంవత్సరంలో విపిఆర్ ట్రస్టు ద్వారా 3జాబ్ మేళాలు నిర్వహించడం జరి గింద ని అన్నారు.

ఎంతో మందికి ఉద్యోగాలు కూ డా ఇవ్వడం జరిగిందని వారు ఏది చేసిన ఒక అ ద్భుతమని ఆమెకొనియాడారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళీ, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఏపిఎస్ఎస్‌డిసి, సెట్నల్ సిఇఒ నాగేశ్వర రావు, జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్సే చేంజి డిఇఒ విజయ్‌కుమార్, కమీషనర్ బాలకృ ష్ణా,ఎంపిడిఒ శ్రీహరి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య ,బత్తల హరికృష్ణా .టంగుటూరు మల్లికార్జునరెడ్డి, సిద్దార్ధ కళాశాల ప్రిన్సిఫల్ సాగర్, రామృష్ణా, నాయకులుమోర్ల మురళీ,గుత్తా శ్రీనివాసులు, తాళ్ల నరసింహస్వామి, పలువురు టిడిపి నాయకులు పాల్గోన్నారు.



## పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి సన్నిధిలో
### ఎస్పీ జి.కృష్ణకాంత్ దంపతుల పూజలు



**పెంచలకోన(రాపూరు),మే13ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని మంగళవారం జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ దంపతులు దర్శించుకోని పూజలు నిర్వహించారు.కోనకు వచ్చిన జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ దంపతులకు బ్రహ్మోత్సవాల సేవా కమిటీ చైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డిలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామివారికి, శ్రీ ఆదిలక్ష్మీఅమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆస్థాన మండపంలో ఆలయ అర్చక స్వాములు ఎస్పీ దంపతులకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేసి స్వామివారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. ఆత్మకూరు డిఎస్పీ వేణుగో పాల్,ఆత్మకూరు సిఐ గంగాధర్, రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్, మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసు లు,సేవా కమిటీ సభ్యుడు పీర్ల సోమయ్య తదితరులున్నారు.